# మనం వరంగల్

ఉమ్మడి జిల్లా అనుబంధం

బుధవారం, నవంబర్ 1, 2023 పేజీలు :




కలిసి పని చేద్దాం...

## అక్రమాల బీఆర్ఎస్ ను తరిమికొడదాం

- రేవూరి గెలుపు ఖాయం- భారీ మెజారిటీయే లక్ష్యం
- రేవూరి రాకతో పరకాల కాంగ్రెస్ శ్రేణుల్లో హుషారు
- కారు దిగుతున్న నేతలు- కాంగ్రెస్ లోకి పెరుగుతున్న వలసల పర్వం
- అట్టహాసంగా జరిగిన కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకుల సమావేశం
- తిరుగులేని మెజారిటీతో గెలిపించాలని పార్టీ శ్రేణులను కోరిన రవీందర్ రావు ఉత్తమ్ దల్వి
- కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటా రేవూరి ప్రకాశ్ రెడ్డి



**పరకాల, అక్టోబర్ 31, మనం న్యూస్ :** మచ్చలేని నేత రేవూరి ప్రకాశ్ రెడ్డి కాంగ్రెస్ లో చేరికతో పరకాల రాజకీయం రసవత్తరంగా మారింది. నిజాయితీకి మారుపేరైన రేవూరికి రోజురోజుకు మద్దతు పెరుగుతోంది. మంచి నేతతో కలిసి పని చేసేందుకు బీఆర్ఎస్ నేతలు ఒక్కొక్కరుగా కారు దిగి కాంగ్రెస్ లో చేరుతున్నారు. ఇప్పటికే ఆయా మండలాల నుంచి 500 మందికి పైగా రేవూరి సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలోకి వలసలు కొనసాగుతున్న తరుణంలో రేవూరి ప్రకాశ్ రెడ్డి తన నివాసంలో కార్యకర్తలు, నాయకులతో సమావేశమయ్యారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఐసీసీ పార్లమెంట్ పరిశీలకులు రవీందర్ రావు ఉత్తమ్ దల్వి హాజరై మాట్లాడుతూ రేవూరి గెలుపు ఇప్పటికే ఖాయం అయిందని, భారీ మెజారిటీ సాధించడమే లక్ష్యంగా అందరూ కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు. రేవూరి రాకతో అధికార పక్ష నేతల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని, ఏం చేయాలో పాలుపోవడం లేదన్నారు. రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ఉన్న ఈ తక్కువ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పార్టీని గెలిపిస్తేనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమన్నారు. కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో అండగా ఉంటానని మాటిచ్చారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి అక్రమాల బీఆర్ఎస్ ను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు.

స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలో

## ప్రచారంలో కాంగ్రెస్ ముందంజ

- తమ మద్దతు కాంగ్రెస్ కే అంటున్న ప్రజలు
- కలవర పడుతున్న బిఆర్ఎస్, బిజెపి నాయకులు
- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు శిరీష్ రెడ్డి



**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 31, మనం న్యూస్ :** స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలో రోజురోజుకు కాంగ్రెస్ పార్టీకి నియోజకవర్గంలో ఆదరణ పెరుగుతున్నదని ప్రజల మధ్యకు దూసుకువెళుతున్న ఇందిరను చూసి బిఆర్ఎస్, బిజెపి నాయకులు కలవర పడుతున్నారని స్టేషన్ ఘన్పూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శిరీష్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో రోజురోజుకూ కాంగ్రెస్ పార్టీ ఆదరణ పెరుగుతున్నదని బిఆర్ఎస్, బిజెపి నాయకులు గ్రామాలలో తిరిగినప్పటికీ ఆదరణ తగ్గుతున్నదని తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధిక సీట్లు గెలుచుకుంటుందని గ్రామాలలో అభ్యర్థి సింగపురం ఇందిర తిరుగుతున్న సమయంలో అనేకమంది ప్రజలు ఆమెను ఆదరిస్తున్నారని తప్పకుండా ఓట్లు వేస్తామని కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తామని భరోసా ఇస్తున్నారని ఆయన తెలిపారు. రఘునాథపల్లి ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో మహిళలు ఆదరిస్తున్నారని గతంలో ఓడిపోయిన ఇందిరా గ్రామాలకు వెళితే ఈసారి తప్పకుండా మిమ్మల్ని గెలిపిస్తాము గ్రామాలలోని సమస్యలు తీర్చండి కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయి దళిత కుటుంబాలు, అట్టడుగు వర్గానికి చెందిన కుటుంబాలు బాగుపడతాయని ఇందిరా గాంధీ, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ఈ దేశం కోసం రాష్ట్రం కోసం కష్టపడుతున్నారంటూ భరోసా ఇస్తున్నారని ఆమె తెలిపారు. స్టేషన్ ఘన్పూర్ మాజీ మార్కెట్ చైర్మన్ అన్నెబోయిన బిక్షపతి మాట్లాడుతూ జఫర్గడ్ మండలాలలో అన్ని గ్రామాలలో కదిలించామని ప్రతి గ్రామములో కాంగ్రెస్ కార్యకర్త తమ శక్తి వంచన లేకుండా పనిచేస్తున్నాడని నియోజకవర్గములో బిజెపి భారత సమితి అభ్యర్థుల కంటే ఎక్కువగా ఇందిరను ఆదరిస్తున్నారని తప్పకుండా ఈసారి గెలిచి తీరుతామని స్టేషన్ ఘన్పూర్ లో జెండా ఎగురవేస్తామని ఆయన అన్నారు. మాజీ మండల -మిగతా 2లో

## ఓట్లు వేసే బాధ్యత మీది : గండ్ర



**జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 31, మనం ప్రతినిధి :** ఓట్లు వేసే బాధ్యత మీది.. అభివృద్ధి చేసే బాధ్యత నాదని.. బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు వేశాలపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి తో పాటు మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య పాల్గొని బీఆర్ఎస్ కు ఓటు వేయాలని అభ్యర్థించారు. వేశాలపల్లి ప్రధాన కూడలి వద్ద ఎమ్మెల్యే అభ్యర్థి మాట్లాడుతూ భూపాలపల్లిలో రోడ్ల విస్తరణ, సైడ్ డ్రైన్ ల నిర్మాణాలు చేపట్టి, స్థానిక ప్రజల జీవన ప్రమాణాలు పెంచడం జరిగిందన్నారు. గడిచిన మూడు ఏళ్లలో ప్రభుత్వ సహకారంతో వేశాలపల్లి వార్డును ప్రత్యేక దృష్టితో సెంటర్ లైటింగ్ సిస్టంతో రోడ్డును నిర్మించుకున్నామని, వేశాలపల్లి ప్రజల ఆత్మగౌరవ ప్రతీకగా రెండు పడకల ఇళ్లను నిర్మించుకోవడం జరిగిందని అన్నారు. గత ఎన్నికల్లో అవకాశం ఇచ్చారు తగినవిధంగా అభివృద్ధి చేశానని, మరోసారి అవకాశం కల్పిస్తే, ఆగి ఉన్న అభివృద్ధి పనులను, రెండు పడకల ఇళ్ల నిర్మాణాలను, గృహలక్ష్మీ, బీసీ బంధులను కొనసాగించుకుందామని తెలిపారు. వచ్చే ఐదేళ్లలో భూపాలపల్లి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసే అవకాశం ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పేద బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందించింది కాంగ్రెస్



**హనుమకొండ, అక్టోబర్ 31, మనం న్యూస్ :** నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్య మానవుల నడ్డి విరుస్తున్నారు హనుమకొండ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో చౌక ధరల దుకాణంలో 11 రకాల సరుకులు ఇచ్చినం నేడు ఈ బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేవలం ఒక బియ్యం మాత్రమె ఇస్తున్నారు, దారిద్ర్య రేఖువకు దిగువగా ఉన్న పేద ప్రజలకు ఉచితంగా రేషన్ కార్డులు ఇచ్చి ఆదుకుంది గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం, విద్యార్థులకు ఫీజ్ రీ ఇంబర్స్మెంట్ ప్రవేశపెట్టి ఉన్నత చదువులు చదువుకోవటానికి అవకాశం కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. మనం కలలుగన్న తెలంగాణ సాకారంనికై కాంగ్రెస్ కు ఓటెయ్యండి తెలంగాణ ఇచ్చిన -మిగతా 2లో

## కడియం గెలుపొందాలని సమ్మక్క సారలక్కకు మొక్కులు చెల్లించిన జడ్పిటిసి బొల్లం అజయ్



రఘునాథపల్లి, అక్టోబర్ 31, మనం న్యూస్ : స్టేషన్ ఘన్‌పూర్ నియోజక వర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి అత్యధిక మెజార్టీతో గెలుపొందాలని కోరుతూ జడ్పీ టీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు బొల్లం అజయ్(మణికంఠ) మంగళవారం మేడారం లోని సమ్మక్క- సారక్క వన దేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన పలువురు బిఆర్ఎస్ నాయకులతో కలిసి దేవతలకు ప్రత్యేక పూజలు చేసి కడియం శ్రీహరి లక్ష ఓట్ల మెజార్టీతో గెలువాలని అమ్మవార్లను కోరుకున్నారు. కడియం ఎమ్మెల్యేగా గెలిపొంది ముచ్చటగా మూడోసారి కేసీఆర్ సీఎం కావాలని దీనికి బీఆర్ఎస్ శ్రేణులు కష్టపడి పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన ఆ అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కార్యదర్శి ముసిపట్ల ఆశోక్, యూత్ మండల అధ్యక్షులు దుబ్బాక హరిష్ గౌడ్,మార్కుల మహేందర్ రెడ్డి,బీర్ఎఎస్ సీనియర్ నాయకులు హరినాథ్, సర్ర ఆశోక్, మల్కపురం అన్వేష్, పేర్నె లెనిన్,బళ్లాకారి ప్రశాంత్, కరిమికొండ నాగరాజు, దుబ్బాక బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రేస్, బీజేపీ, టీడీపీ నాయకులు



**లింగాల ఘనపురం, అక్టోబరు 31, మనం న్యూస్ :** కాంగ్రేస్, బీజేపీ, టీడీపీ, పార్టీలకు చేందిన నాయకులు కార్యకర్తలు లింగాల గణపురం గ్రామ శాఖ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో మంగళవారం చేరారు, వీరికి స్టేషన్ ఘనపూర్ అభ్యర్థి,ఎమ్మెల్సీ కడియం శ్రీహరి పార్టీ కండువా కప్పి ఆహ్వానిచ్చారు,బిఆర్ఎస్ పార్టీలో చేరినవారు కుంటి రామచందర్, ప్యాట యాకయ్య,రాగల ఆనంద్,ముత్యాల అజయ్,గట్టగల్ల విష్ణు, ఎల్లయ్య, అజయ్, పడిగం సాయికుమార్, నక్క మణి, జీడిగళ్ల విజయ్, బంగారి, రాగల రమేష్, యాదయ్య, ఏదునూరి అంజయ్య,సారయ్య లు ఉన్నారు

## పేద బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందించింది కాంగ్రెస్



**మొదటి పేజీ తరువాయి....**కాంగ్రెస్ కు ఒక్క అవకాశం ఇద్దామని, మనం కలలుగన్న తెలంగాణ సాకారం కావడానికి హస్తం గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సంజయ్ జాగీదార్, సయిండ్ల శ్రీకాంత్, కార్పొ రేటర్ తోట వెంకటేశ్వర్లు, తోట పవన్, మంద రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ తెలుగు క్రిస్టియన్ కాన్ఫరెన్స్



కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 30, మనం న్యూస్ : ప్రపంచ తెలుగు క్రిస్టియన్ కాన్ఫరెన్స్ క్రైస్ట్ వర్షిప్ సెంటర్ ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్స్ రాజమండ్రి లో నేడు మంగళవారము, బుధవారము, గురు వారం ప్రతిరోజు ఉదయము 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు క్రైస్తవ సంగీత విద్వాంసులు, గాయనీ గాయకులచే మధురమైన ఆత్మీయ గానాలు, సంగీతంలో విశ్వాసులు అలరించారు. అధిక సంఖ్యలో దైవ సంభూతులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్దే నా ఎజెండా



**స్టేషన్ఘన్పూర్, అక్టోబర్ 31, మనం న్యూస్:** జఫర్‌గడ్ మండలం రఘునాథ్ పల్లి గ్రామము నందు బిఅర్ఎస్ పార్టీ గ్రామ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం జరిగింది. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ బిఅర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, యంఎల్‌సి కడియం శ్రీహరి ని గ్రామ ప్రజలు భారీ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ అభివృద్ధి నా ఎజెండా ఇక్కడి ప్రజలను మర్చిపోము ఎందుకంటే రాజకీయ జన్మనిచ్చిన నియోజకవర్గాన్ని ఎప్పుడు మర్చిపోకుండా అభివృద్ధి చేస్తూ ఉన్నాను ఎమ్మెల్యే గా ఉన్న, ఉపముఖ్యమంత్రిగా, ఎంపీగా, ఎమ్మెల్సీగా, ఉన్నప్పటికీ ఆయా శాఖల ద్వారా నిధులు తీసుకువచ్చే నియోజకవర్గం పలు గ్రామాలలో అభివృద్ధి చేసిన ఘనత నాకు దక్కినదని ప్రజలు నన్ను ఆశీర్వదిస్తారని మీరు నన్ను భారీ మెజారిటీతో గెలిపిస్తే గ్రామంలో రోడ్లు, మహిళలకు కమ్యూనిటీ హాళ్లు మంజూరు చేస్తానన్నారు. కేసీఆర్ నాయకత్వంలో ప్రత్యేక రాష్ట్రం సాధించిన తర్వాత సీఎంగా పదేళ్ల పరిపాలనలో దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని సంక్షేమ పథకాలు ఇక్కడ అమలు చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వస్తే రాష్ట్రంలో అంధకారం ఏర్పడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నం చేస్తుందని, స్టేషన్‌ఘన్‌పూర్ బిఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. కల్లబొల్లి మాటలతో మోసపూరిత హామీలతో కాంగ్రెస్ తెలంగాణ రైతులను ఆగం చేస్తుంది అంటూ ఆయన చెప్పారు. మూడు గంటల కరెంటు కావాలా, 24 గంటల కరెంట్ కావాలా అన్నారు. ఇంత మంచి పాలన చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు మద్దతుగా నిలిచి, మూడో సారి అధికారం కట్టబెట్టాలని కోరారు. స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలో 30 సంవత్సరాలుగా ఉంటున్నానని ఈ నియోజకవర్గ ప్రజల కష్ట సుఖాలలో పాలుపంచుకుంటున్నానని కొంతమంది మాట్లాడే మాటలు వింటుంటే నవ్వు వస్తుందని, అభివృద్ధి అంటే తెలియదట ఎన్నికలప్పుడే నియోజకవర్గం వైపుకు వస్తానట ఇవి కాంగ్రెస్ పార్టీ వాళ్లు మాట్లాడే మాటలని, ఎవరు ఎప్పుడు వస్తున్నారు ప్రజలు గమనిస్తున్నారని ఎవరు అభివృద్ధి చేస్తారో ఎవరు అభివృద్ధి చేసినారో ప్రజలు చూస్తున్నారని ఆయన అన్నారు. జఫర్గడ్ మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఘనత నాకే ఉందని ఉప్పుగల్లు చెరువు నష్కల్, జఫర్గడ్ మండల కేంద్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశానని ఇక్కడి గ్రామాలతో పరిచయాలు ఉన్నాయని, గ్రామాలలో అభివృద్ధి చేసిన కాబట్టే ఈరోజు ధైర్యంగా ప్రజలతో మమేకమై తిరుగుతున్నానని అనేక తండాలలో నా వంతు అభివృద్ధి ఉందని ఇది ఎవరు చెప్పినా చెప్పకపోయినా ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు మరోసారి ముఖ్యమంత్రి తప్పకుండా అవుతారని అందుకు రాష్ట్ర ప్రజలు ఆయనను కోరుకుంటున్నారని వారు మరోసారి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి, బేబీ శ్రీనివాస్, ఎంపీపీ సుదర్శన్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు, బ్రహ్మారెడ్డి, రాజేష్ నాయక్, వైస్ ఎంపీపీ కనకయ్య, అయోధ్య, బాబు, మండల పార్టీ అధ్యక్షుడు, ఎంపీటీసీ సర్పంచ్, పార్టీ సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో

# ప్రచారంలో కాంగ్రెస్ ముందంజ





**మొదట పేజీ తరువాయి...**పార్టీ అధ్యక్షుడు చెవుల యాదగిరి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలోకి రావడానికి చాలా మంది భారత రాష్ట్ర సమితి, బిజెపి నాయకులు ఉన్నారని తప్పకుండా వారిని పార్టీలోకి ఆహ్వానిస్తామని బిఆర్ఎస్ పార్టీని ఓడించడమే లక్ష్యంగా పెట్టుకున్నారని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోనికి తీసుకురావడానికి మా వంతు తప్పకుండా సహకారం ఉంటుందని అనేకమంది ఇంద్రను కలుస్తున్నారని వారు తెలిపారు. చిల్పూర్ మండల అధ్యక్షుడు సురేష్ మాట్లాడుతూ ఇద్దరు ఉపముఖ్యమంత్రులు ఉండే జనగామ జిల్లా చైర్మన్ గా ఉన్నా చిల్పూర్ మండలం ఏ అభివృద్ధి కాలేదని కొట్లాటలో గొడవలు తప్ప ఇక్కడ ఒరిగింది ఏమీ లేదని గతంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఉన్న వారు చేసిన అభివృద్ధి తప్ప ఈ ప్రభుత్వంలో ఏమీ జరగలేదంటూ తీవ్రంగా విమర్శించారు రానున్న శాసనసభ ఎన్నికల్లో తప్పకుండా మండలంలో అధిక మెజార్టీని అందిస్తామని తెలిపారు. అదేవిధంగా వేలేరు, లింగాల గణపురం మండలాలకు చెందిన మండల పార్టీ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య, ఐలయ్య, కత్తి సంపత్, ప్రసాద్ మాట్లాడుతూ మండలాల్లో అత్యధిక ఓట్లను సాధిస్తామని ఇందిర గెలుపు కోసం ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఎవరు ఎన్ని కుట్రలు కుతంత్రాలు పన్నినా తప్పకుండా స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర రెడ్డి, దిలీప్, నాగన్న, చింత ఎల్లయ్య, కోరుకొప్పుల మహేందర్, మార్క శ్రీనివాస్, సింగపురం వెంకటయ్య, రమేష్, వెంకటేశ్వర్లు, కుమార్ లతోపాటు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# హలో మాదిగ ఛలో ఇందిరా పార్క్ యుద్ధభేరిని విజయవంతం చేయాలి

**-ఎమ్మార్పీఎస్ టిఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ళపెల్లి విజయ్**



**హనుమకొండ వడ్డేపల్లి, అక్టోబర్ 31, మనం న్యూస్ :** నవంబర్ 5 న హలో మాదిగ చలో ఇందిరా పార్క్ మాదిగల యుద్ధభేరిని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ టిఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపెల్లి విజయ్ పిలుపునిచ్చారు. వడ్డేపల్లి చర్చి సర్కిల్లో మాదిగల యుద్ధభేరి కరపత్రాలను మంగళవారం విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు సమావేశంలో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ బిల్లును పార్లమెంట్ లో ప్రవేశపెట్టే విధంగా అన్ని రాజకీయ పక్షాలు అధికార బిజెపి మీద ఒత్తిడి పెంచాలని, మాదిగలు తెలంగాణ రాష్ట్రంలో మిగతా కులాల కంటే అధికంగా ఉన్నారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో మాదిగలు ముందు వరుసలో నిలబడ్డారు. కేసులు, నిర్బంధాలు, జైలుజీవితం అనుభవించారు. దళితులకు మూడు ఎకరాలు భూమి ఇస్తానని చెప్పిన మాట నీటి మీద రాతగా మారిపోయింది. తెలంగాణ రాక మునుపు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా మాదిగలకు అన్ని రంగాల్లో అన్యాయం జరుగుతూనే ఉంది, అన్ని రాజకీయ పార్టీలు మాదిగ డిక్లరేషన్ ప్రకటించాలి. ఎస్సీ వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలి. డప్పు, చెప్పు వృత్తిదారులకు తక్షణమే నాలుగు వేల పెన్షన్ ప్రకటించాలి. 10 సంవత్సరాల కాలంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులపై ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలి, రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలి, మంత్రివర్గంలో మాదిగలకు సముచిత స్థానం కల్పించాలి, హైదరాబాద్ జిల్లాకు భాగమతి జిల్లాగా నామకరణం చేయాలి, గ్రామస్థాయి నుంచి అధిక సంఖ్యలో మాదిగలు తరలివచ్చి మాదిగల యుద్ధభేరిని బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా బాధ్యులు ఇల్లందులో భాస్కర్, తాళ్లపెల్లి యోబు, దుప్పటి కోటి , హేమంత్, పవన్, సమ్మన్న, యాదగిరి, వీరన్న, ప్రభాకర్, పీటర్, వీరేందర్, వీరన్న, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి శ్రేణులు



**వర్ధన్నపేట, అక్టోబర్ 31, మనం న్యూస్ :** వర్ధన్నపేట పట్టణ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శ్రీ బాలాంజనేయ స్వామి ఆలయంలో వర్ధన్నపేట బిజెపి అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ ప్రజల ఆశీర్వాదంతో అధిక మెజార్టీతో గెలుపొందాలని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాజపా వరంగల్ జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి పెద్దూరి రాజ్ కుమార్, జిల్లా ప్రచార కార్యదర్శి పిట్టల రాజు, పట్టణ అధ్యక్షులు చిటూరి రాజు, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఐత రవి కుమార్, పట్టణ మాజీ అధ్యక్షులు జిల్లా నాయకులు కొండేటి సత్యం, పట్టణ ఉపాధ్యక్షులు గిరి ప్రసాద్, పట్టణ ప్రధాన కార్యదర్శి మల్లెపాక అనిల్ కుమార్, పట్టణ ఎస్సి సెల్ అధ్యక్షులు కొండేటి బాబు, సీనియర్ నాయకులు బోయినపల్లి దేవేందర్, రావు కీర్తి బాబురావు, ఆలకుంట శీను, నిమ్మని సోమేశ్వరరావు, వడ్లకొండ శ్యాం ప్రసాద్, బొంత రవి, ఆలకుంట అశోక్, మోటపోతుల కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలకు దక్కిన అరుదైన గౌరవం

**- సేవా రత్న నేషనల్ అవార్డుకు ఎంపికైన వైద్యుడు చాట్ల రవీందర్**
**- ఉత్తమ వైద్యుడు రవీందర్ కు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అవార్డుతో పాటు ఘన సత్కారం**



**మొగుళ్లపల్లి, అక్టోబర్ 31, మనం న్యూస్:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన ఆర్ఎంపి వైద్యుడు డాక్టర్ చాట్ల రవీందర్ చేసిన ఉత్తమ సేవలకు అరుదైన గౌరవం దక్కింది. చాట్ల రవీందర్ గత 20 సంవత్సరాల నుండి మొగుళ్లపల్లి మండల పరిధిలోని పలు గ్రామాల ప్రజలకు రాత్రానక, పగలనకా..డబ్బులు ఇచ్చిన ఇవ్వక పోయినప్పటికీ వైద్య సేవలు అందించుకుంటూ ప్రజల మన్ననలను పొందారు. కరోనా మహమ్మారి విజృంభిస్తున్న సమయంలో ప్రాణాలకు తెగించి ప్రజలకు వైద్య సహాయ సహకారాలు అందించారు. ఎందరో బడుగు, బలహీన వర్గాల ప్రజలకు వైద్య సేవలు అందించిన చాట్ల రవీందర్ సేవలను గుర్తించి, బహుజన సాహిత్య అకాడమీ అనే స్వచ్ఛంద సంస్థ ఉత్తమ సేవా రత్న నేషనల్ అవార్డుకు ఎంపిక చేయగా ఆదివారం హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా సేవా రత్న జాతీయ అవార్డును అందుకున్నారు. అనంతరం ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. తనకు వచ్చిన ఈ గౌరవం తన కుటుంబ సభ్యుల వల్లనే దక్కిందని, తనను తన తల్లిదండ్రులు ఉన్నతంగా తీర్చిదిద్దారని, తన తల్లిదండ్రుల రుణాన్ని ఈ జన్మలో తీర్చుకోలేనిదన్నారు. తనకు దక్కిన ఈ అవార్డుతో బాధ్యతలు మరింతగా పెరిగాయని తెలిపారు. ఈ సందర్భంగా తనకు ఈ అవార్డు వచ్చేందుకు కృషి చేసిన బహుజన సాహిత్య అకాడమీ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎం గౌతమ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేష్, జిల్లా అధ్యక్షులు తాటికంటి ఐలన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి వంగ కుమారస్వామిలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి 17 రాష్ట్రాల నుంచి 500 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నూతన మేనిఫేస్టోతో అరూరి రమేష్ ను గెలిపించండి



**వర్ధన్నపేట, అక్టోబర్ 31, మనం న్యూస్ :** వర్ధన్నపేట పట్టణం లోని 11వ డివిజన్ లో వార్డు కౌన్సిలర్ మున్సిపల్ వైస్ చైర్మన్ కోమాండ్ల ఎలేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ సంక్షేమ ఫలాలను గుర్తు చేస్తూ నూతన మేనిఫెస్టో ద్వారా భవిష్యత్తులో అందబోయే సంక్షేమ పథకాలను వివరిస్తూ వారి అమూల్యమైన ఓటు ను కారు గుర్తుపై వేసి వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేశ్ ని అత్యధిక మెజారిటీ తో గెలిపించగలరని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు సిలువేరు కుమారస్వామి, మడిషెట్టి లక్ష్మణ్, బొజ్జ ప్రభాకర్, బూత్ కన్వీనర్ సిలివేరు రాజు, అధ్యక్షులు తోట శ్రీనివాస్, పులి సత్యనారాయణ, బొంపెల్లి వెంకటేశ్వర రావు, చిదిరాల రమేష్, మైసా వీరేందర్, ఎడ్ల మల్లికార్జున్, మహమ్మద్ సొహెల్, బండి సంతోష్, కంజర్ల రవి, నాయిని రాజు, కుదురుపాక ప్రసాద్, మహమ్మద్ మొయినుద్దీన్, పొడిశెట్టి గిరి తదితరులు పాల్గొన్నారు.

# పంట పొలాలను నష్టం చేస్తున్న కోతుల నుండి రైతులకు విముక్తి

**-ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషా**



**పాలకుర్తి, అక్టోబర్ 31, మనం న్యూస్:** మండల రైతుల పంట పొలాలను గ్రామాలలో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న కోతుల నుండి విముక్తి కలిగిందని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషా అన్నారు. మంత్రి ఆదేశాల మేరకు తిరుపతి నుండి మంకీ క్యాచర్స్ స్పెషల్ టీమ్ ను పిలిపించి కోతులు పట్టించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల వెనుక భాగంలో కోతులను పట్టే బోన్ లు మంగళవారం ఏర్పాటు చేయించడం జరిగిందన్నారు. మంకీ క్యాచర్స్ ఆ బోనుతో దాదాపు 50 కోతులను పట్టాం ని ప్రజల బాగు కోసం ఏల సుందర్ కోతుల సమస్య పరిష్కారం దిశగా చేప డుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల సుందర్ చేపట్టిన ఈ కార్యక్రమం ఎంతో ఆదర్శనీయమని ప్రజల బాగు కోసం కృషి చేస్తున్న సుందర్ ను ఉషా దయాకర్ రావు ప్రత్యేకించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, జిల్లా జడ్పీకోఆప్షన్ మెంబర్ ఎండి మదార్, సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు, కేయూ జేఏసీ వైస్ చైర్మన్ డాక్టర్ మేడారపు సుధాకర్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు వీరమనేని సోమేశ్వర్ రావు లు పాల్గొన్నారు.

# రేవూరి ప్రకాశ్ రెడ్డిని కలిసిన పరకాల తెదేపా నాయకులు

**పరకాల, అక్టోబర్ 31, మనం న్యూస్ :** తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్ది రాజకీయాలు చాలా రసవత్తరంగా మారుతున్నాయి. ముఖ్యంగా పలువురు నేతలు పార్టీలు మారుతున్నారు. తాజాగా తెతెదేపా పరకాల నియోజక వర్గ ఇంచార్జి పార్టీకీ ఇటీవలే రాజీనామా చేయగ పరకాల పట్టణంలో టిడిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఇటివలే కాంగ్రెస్ పార్టీ కి పరకాల టికెట్ రేవూరి ప్రకాశ్ రెడ్డి నీ అధిష్టానం ప్రకటించింది పాత టిడిపి సీనియర్ నాయకులు బొచ్చు కుమార్ మహరాజ్ ఆధ్వర్యంలో తమ కార్యకర్తలతో మంగళవారం రేవూరి ప్రకాశ్ రెడ్డిని హన్మకొండ భవాని నగర్ లోని తన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పరకాల ఎమ్మెల్యే టికెట్ వచ్చిన సందర్భంగా పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలో మీతో పాటు మీకు వెన్నంటి ఉండి మా నియోజకవర్గంలో మీ గెలుపు కోసం కష్టపడి పని చేస్తామని అన్నారు, పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఏకు సారయ్య (బ్యాంకు),జేరిపోతుల గోపి,ఏకు మనోజ్, మారేపల్లి సురేష్ పాల్గొన్నారు

## కాంగ్రెస్‌లోకి కొనసాగుతున్న వలసల పర్వం

### - ఒక్కొక్కరుగా కారు దిగుతున్న బీఆర్ఎస్ నేతలు



**గీసుగొండ, అక్టోబర్ 31, మనం న్యూస్ :** రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో గీసుగొండ మండలం అనంతారం గ్రామ సర్పంచ్ మక్కేన అశ్విని-మురళీమోహన్ కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి ఏఐసీసీ అబ్జర్వర్ డాక్టర్ శ్రవణ్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు

## రాష్ట్ర కుమ్మరి సంఘం రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షునిగా కొన్నే సిద్దులు



**నర్మెట్ట, అక్టోబర్ 31, మనం న్యూస్ :** నర్మెట గ్రామానికి చెందిన కొన్ని సిద్ధులు ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ నాయకులు కుమ్మరి కుమ్మరుల ముద్దుబిడ్డ కుమ్మర్ల సమస్యలపై రాజకీయ సామాజిక సేవా రంగాలలో చురుకుగా పాల్గొని తనదైన పాత్ర పోషిస్తున్నందున కుమ్మర్ల సంఘం జిల్లా రాష్ట్ర నాయకులు అతని సేవలను గుర్తించి మంగళవారం రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షునిగా ఆయనను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ రాష్ట్ర కొమ్మరల సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ఆకారమోహన్ గౌరవ అధ్యక్షులు కోడూరు చంద్రయ్య రాష్ట్ర అధ్యక్షులు నిలిగొండ లక్ష్మణ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏనుగుతల యాదగిరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## మంత్రి దయకార్ రావు గెలిపె లక్ష్యంగా దివ్యాంగులు కృషి చేయాలి



**పాలకుర్తి, అక్టోబర్ 31, మనం న్యూస్ :** పాలకుర్తి ఎమ్మెల్యే గా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గెలుపు కోసం దివ్యాంగులు ప్రతి ఒక్కరు కృషి చేయాలని దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎండి అజీమ్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రం లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రావుల సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన దివ్యాంగుల సేవా సమితి నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశనికి ముఖ్య అతిథిగా అజీమ్ పాల్గొని మాట్లాడుతూ పాలకుర్తి ఎమ్మెల్యే గా మంత్రి దయాకర్ రావు ను అధిక మెజార్టీ తో జెలిపించాలని కోరారు. ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా దివ్యాంగులకు ఎనలేని సహకారం అందిస్తున్నాడని. ప్రభుత్వ సంక్షేమ పతకలలో దివ్యాంగుల అభివృద్ధి కోసం కృషి చేసాడన్నారు. నియోజకవర్గంలోని దివ్యాంగులకు తన ఎర్రబెల్లి ట్రస్ట్ ద్వారా బ్యాటరీ ట్రైసైకిల్స్, కొన్ని కోట్ల రూపాయల వ్యయం తో ప్రముఖ కంపెనీల బైక్లులు కొనుగోలు చేసి, ఉచితంగా పంపిణీ చేసరన్నారు. కరోనా కష్ట కాలంలో ఆదుకున్న తీరు హర్షనీయమన్నారు. దయన్న సేవలు కొనసాగాలంటే మరోసారి గెలిచేందుకు దివ్యాంగులు తమ వంతు ప్రచారం చేయాలని కోరారు. మంత్రి నామినేషన్ తర్వాత ఆయన గెలుపుకోసం దివ్యాంగులు విస్తృతంగా ప్రచారం చేస్తామని తెలిపారు. జడ్పీటీసి శ్రీనివాస రావు, దివ్యాంగుల నియోజకవర్గ నాయకులు మంద ఎల్లయ్య, దిండిగాల వెంకన్న, మండల అధ్యక్షుడు మద్దికుంట్ల స్వామి, కోశాధికారి భూక్యా భిక్కు, జిలుకర శ్రీనివాస్, నారగోని యాకయ్య, అనపర్తి మధు, శివరాత్రి వెంకటేష్, స్వర్ణ, గాదరి శోభ, కూన్సత్ రెడ్యానాయక్, చిట్యాల సంధ్య పాల్గొన్నారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ ను ఆదర్శంగా తీసుకోవాలి

### - జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



**జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 31, మనం ప్రతినిధి :** స్వతంత్ర భారత ప్రథమ హెూమ్ శాఖ మంత్రి స్వర్గీయ సర్ధార్ వల్లభాయ్ పటేల్ జీవితం ప్రతి ఒక్కరికీ అదర్శనీయమని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా "జాతీయ ఐక్యత దినోత్సవం" ను పురస్కరించుకుని జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని పోలీసు కార్యాలయంలో మంగళవారం జాతీయ ఏక్తా దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించి, పటేల్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. పోలీస్ అధికారులు, సిబ్బందితో ఏక్తా దివాస్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ పోరాటమే ఊపిరిగా వల్లా భాయ్ పటేల్ ప్రస్థానం కొనసాగిందన్నారు. దేశ సమగ్రత కోసం శ్రమించిన ధీరుడు పటేల్ అని, చిన్నచిన్న రాజ్యాలను దేశంలో విలీనం చేసిన ఘనత ఉక్కుమనిషి సర్దార్ పటేల్ కే దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్, డీఎస్పీ నారాయణ నాయక్, ఇన్స్పెక్టర్లు వేణుచందర్, సూర్య ప్రకాష్, రామ్ నర్సింహారెడ్డి, రవీందర్, డీపీఓ ఏఓ వసీం ఫర్హానా, సూపరింటెండెంట్ సోఫియా సుల్తానా, సీసీ ప్రదీప్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# మావోయిస్టులకు ఎవరు భయపడవద్దు

### -నిర్భయంగా ఓటు వేయండి
### -మీకు భద్రతగా మేముంటాం
### -జిల్లా ఎస్పీ గౌష్ ఆలం
### వెంకటాపురం పరిధిలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన జిల్లా ఎస్పీ



**వెంకటాపురం నుగూరు, అక్టోబర్ 31, మనం న్యూస్ :** ములుగు జిల్లా వెంకటాపురం పరిధిలో మావోయిస్టు ప్రాబల్యం ఉన్నందున ఓటు వేయడానికి ఎవరు భయపడవద్దని, మీ అందరికీ పోలీసు బలగాలు తోడుగా ఉంటాయని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించు కొని మెరుగైన సమాజాన్ని నిర్మించడంలో తమ పాత్ర పోషించాలని ములుగు జిల్లా ఎస్పీ గౌష్ ఆలం పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ప్రధాన కూడళ్ళు రహదారుల వెంబడి వాడ వాడ తిరుగుతూ ప్రజలలో ఎన్నికల పట్ల విశ్వాసాన్ని పెంపొందించే దిశగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని ఈ సందర్భంగా ఎస్పీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పి ఏటూరునాగారం సిరిశెట్టి సంకీర్త్, ఐపిఎస్ సిఐ వెంకటాపురం కుమార్, ఎస్ఐ వెంకటాపురం అశోక్, ఎస్ఐ తిరుపతి రావు సిఆర్పిఎ పాల్గొన్నారు.

# ఎటుకూరి జయరాజు ఆధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్



**చెన్నారావుపేట, అక్టోబర్ 31, మనం న్యూస్ :** చెన్నారావుపేట మండలం తిమ్మరాయన్ పాడు గ్రామంలో దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎటుకూరి జయరాజ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఉంచిన ఉన్నటువంటి పథకాలను ప్రజలకు వివరిస్తూ, కాంగ్రెస్ గెలవడం ఇందిరమ్మ పాలన రావడం ఖాయమని గడప గడపకు కాంగ్రెస్ అనే నినాదంతో ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జోర్నెస్, నిజాం, వకీల్ పాషా, పి బాలయ్య, ఎన్ బాల జోజి, నరిశెట్టి శౌరి, కొండవీటి పాపారావు, దేవదానయ్య, ఇన్నచోరీ, డి కిషోర్, పూతోట బాబు, అన్ను పాషా, విజయ్, మంద నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్ళు లేకున్నా పట్టుదలతో ఇష్టంగా చదువుతే ఏదైనా సాధించవచ్చు హిమ బిందు



**పాలకుర్తి, అక్టోబర్ 31, మనం న్యూస్ :** కళ్ళు లేకున్నా పట్టుదలతో కష్టంగా కాకుండా ఇష్టంగా చదువుతే ఏదైనా సాధించవచ్చు అని హిమ బిందు తెలిపారు. మంగళవారం వావిలాల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదిన జాతి ఐక్యత దినోత్సవం సందర్భంగ నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హిమాబిందు పాల్గొన్నది. మండలంలోని లక్ష్మినారాయణ పురం గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు సుభద్ర ల పెద్ద కూతురు హిమబిందు 5 వ తరగతి వరకు లక్ష్మీ నారాయణపురం లో ప్రైమరీ స్కూళ్ళో చదువుతున్నపుడు కొద్దిగా చూపు ఉండేదని, ఆ క్రమంగా పూర్తిగా చూపు పోయినా అధైర్య పడక చదవు మీద ఇష్టంతో హైద్రాబాద్ లో బ్లైండ్స్ (అందుల) స్కూళ్ళో, కాలేజిలో చదివి పొలిటికల్ సైన్స్ లో పీజీ పూర్తి చేసి పట్టుదల తో నాంచారి మడూర్ లో ఏపిజిబివి బ్యాంక్ క్యాషియర్ గా ఉద్యోగం సంపాదించానని తెలిపారు. ఈ సందర్భంగా హిమాబిందు విద్యార్థులనుద్దేశిస్తు మాట్లాడుతూ కళ్ళు లేకున్నా చదువును కష్టంగా కాకుండా ఇష్టంగా చదువుకుంటే పట్టుదలతో ఏదైనా సాధించవచ్చుని అన్నారు. నా విజయానికి మా నాన్న కారణమని చెప్తూ బ్రెయిన్ మాత్రమే నాది కళ్ళు మాత్రం మా నాన్నవని తెలిపింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

# ఓట్లు వేసే బాధ్యత మీది...అభివృద్ధి చేసే బాధ్యత నాది..

**- ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి..**
**-వేశాలపల్లిలో విస్తృతంగా ప్రచారం**



**జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 31, మనం ప్రతినిధి :** ఓట్లు వేసే బాధ్యత మీది.. అభివృద్ధి చేసే బాధ్యత నాదని.. బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు వేశాలపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి తో పాటు మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య పాల్గొని బీఆర్ఎస్ కు ఓటు వేయాలని అభ్యర్థించారు. వేశాలపల్లి ప్రధాన కూడలి వద్ద ఎమ్మెల్యే అభ్యర్థి మాట్లాడుతూ భూపాలపల్లిలో రోడ్ల విస్తరణ, సైడ్ డ్రైన్ల నిర్మాణాలు చేపట్టి, స్థానిక ప్రజల జీవన ప్రమాణాలు పెంచడం జరిగిందన్నారు. గడిచిన మూడు ఏళ్లలో ప్రభుత్వ సహకారంతో వేశాలపల్లి వార్డును ప్రత్యేక దృష్టితో సెంటర్ లైటింగ్ సిస్టంతో రోడ్డును నిర్మించుకున్నామని, వేశాలపల్లి ప్రజల ఆత్మగౌరవ ప్రతీకగా రెండు పడకల ఇళ్లను నిర్మించుకోవడం జరిగిందని అన్నారు. గత ఎన్నికల్లో అవకాశం ఇచ్చారు తగినవిధంగా అభివృద్ధి చేశానని, మరోసారి అవకాశం కల్పిస్తే, ఆగి ఉన్న అభివృద్ధి పనులను, రెండు పడకల ఇళ్ల నిర్మాణాలను, గృహలక్ష్మీ, బీసీ బంధులను కొనసాగించుకుందామని తెలిపారు. వచ్చే ఐదేళ్లలో భూపాలపల్లి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసే అవకాశం ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎన్నికల శిక్షణను సద్వినియోగం చేసుకోండి

**-వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి ప్రావీణ్య**
**-పి.ఓ/ఏ.పి.ఓ. లకు ఎన్నికల నిర్వహణ పై శిక్షణ**



**వరంగల్, అక్టోబర్ 31, మనం ప్రతినిధి :** ఎన్నికల శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి ప్రావీణ్య పేర్కొన్నారు. మంగళవారం ఎల్బి కళాశాల లో ప్రిసైడింగ్ (పి.ఓ), అసిస్టెంట్ ప్రిసైడింగ్ (ఏ.పి.ఓ) అధికారులకు ఏర్పాటు చేసిన ఎన్నికల శిక్షణ శిబిరాన్ని వరంగల్ తూర్పు రిటర్నింగ్ అధికారి షేక్ రిజ్వాన్ బాషా తో కలసి కలెక్టర్ సందర్శించి శిక్షణ విధానాన్ని పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించడానికి తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ జిలాల్లోని 3 అసంబ్లీ నియోజకవర్గాలకు గాను 2036 సిబ్బందిని కేటాయించడం జరిగిందని అన్నారు. వరంగల్ తూర్పు నకు 981 పోలింగ్ సిబ్బందిని కేటాయించి మూడు రోజుల పాటు బ్యాచ్ ల వారీగా తొలి విడత శిక్షణ అందజేయడం జరుగుతున్నదని, ఎన్నికలలో ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకమని, ఎన్నికల సంఘం రూపొందించిన పుస్తకాన్ని అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, నియమాలను పాటించాలని, ఎన్నికల సంఘం జారీ చేస్తున్న నూతన నిబంధనలు, ప్రకారం ఎన్నికలను నిర్వహించాలని, ఎన్నికల పట్ల నిర్లక్ష్యం వహించ కూడదని, పోలింగ్ సందర్భంగా నిర్వహించాల్సిన విధులు, చేయకూడని వాటిపై అవగాహన ఉండాలన్నారు. శిక్షణ పొందిన రోజు నుండి పోలింగ్ ముగిసే వరకు తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్తల పట్ల అధికారులుగా విధులు నిర్వహించే వారికి అన్ని అంశాల పట్ల పూర్తి అవగాహన ఉండాలని తెలిపారు. ఎన్నికల విధులకు నియమించబడిన ఉద్యోగులు, సిబ్బంది ఎలాంటి పార్టీలకు అభ్యర్థులకు అనుబంధంగా ఉండకూడదని, ఎన్నికల ప్రవర్తన నియమావళి కఠినంగా అమలు చేయబడుతున్నందున జాగ్రత్తగా విధులు నిర్వహించాలని, పోలింగ్ రోజు, పోలింగ్ ముందు రోజు చేయాల్సిన పనులను చెక్ లిస్ట్ తయారు చేసుకుని, అందుకు అనుగుణంగా విధులు నిర్వహించాలని, పోలింగ్ సందర్భంగా ప్రతి పిఓ తీసుకోవాల్సిన మెటీరియల్, ఈవీఎంల నిర్వహణ, ఓటరు జాబితా మార్కడ్ కాపీ, పిఓ, ఏపిఓ డైరీ, వారి విధులు, పోలింగ్ కేంద్రం బయట ప్రదర్శించాల్సిన సామాగ్రి, పోలింగ్ కేంద్రంలోకి అనుమతించే వారు, మాక్ పోల్, ఈవీఎం, వివి ఫ్యాట్ లను ఎలా అనుసంధానం చేయాలి వంటి అన్ని విషయాలు ఒకటికి రెండుసార్లు చదువడంతో పాటు ఆచరాత్మకంగా సాధన చేయాలని అన్నారు. ఫారం లను పూరించే సాధన ఈ శిక్షణలో చేయాలని సూచించారు. పోలింగ్ కు ఒక్క రోజు ముందు, పోలింగ్ రోజు, పోలింగ్ అధికారులు తీసుకోవాల్సిన చర్యలు, విధుల పై స్పష్టత ఉండాలని, ఎన్నికల నిబంధన ప్రకారం విధులు నిర్వహించాలన్నారు. పోలింగ్ రోజు, పోలింగ్ ప్రారంభానికి ముందు అన్ని పార్టీల ఏజెంట్లు సమక్షంలో మాక్ పోల్ నిర్వహించాలన్నారు. ఓటరు జాబితాలో పోస్టల్ బ్యాలేట్, చనిపోయిన వారి వివరాలు, తదితర వివరాలను మార్క్ చేయబడి ఉంటుంది ఓటు వేయడానికి వచ్చే ఓటరు వద్ద ఏపిక్ కార్డుతో (12) రకాల ఇతర ప్రభుత్వ గుర్తింపు పొందిన కార్డులను వినియోగించుకోవచ్చు అన్నారు. శిక్షణ పూర్తయిన తదుపరి పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. నేడు గైర్హాజరైన వారు మరుసటి రోజు తప్పక హాజరవ్వాలని లేనిచో కఠిన చర్యలు తీసుకొంటామన్నారు. ఈ సందర్భంగా రెండవ సేషన్ లో వివి ఫ్యాట్ లపై ప్రాక్టికల్ గా సిబ్బందికి ఇస్తున్న శిక్షణను కలెక్టర్ పరిశీలించారు.

# ఆశీర్వదించండి జనగామను అభివృద్ధి చేసి చూపిస్తా

**-కేసీఆర్ ఆశయానికి తోడుగా నిలుస్తా**
**-జనగామ జిల్లా కేంద్రంలోని పలు వార్డుల్లో పల్లా ప్రచారం**
**-బిఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి**



**జనగామ, అక్టోబర్ 31, మనం ప్రతినిధి :** అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా నవంబర్ నెలలో జరిగే ఎన్నికల్లో జనగామ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థిగా కేసీఆర్ బలపరిచిన అభ్యర్థిగా నన్ను ఆశీర్వదిస్తే జనగామ ప్రజల అడుగుల్లో అడుగునై కేసీఆర్ ఆశయానికి తోడుగా నిలుస్తానని పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం జనగామ జిల్లా కేంద్రంలోని 202122,28,290 వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో పల్లాకు ప్రజలు జననీరాజనం పట్టారు. 29 వార్డులో పల్లా రాజేశ్వర్ రెడ్డికి మంగళహారతులతో స్వాగతం పలికి పెద్ద ఎత్తున ఆశీర్వదించారు. కోలాటాలు భానాలతో పల్లాకు ప్రజలు ఆశీర్వాదం పలికి పల్లా వెంట ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

## రాష్ట్ర కుమ్మరి సంఘం రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షునిగా కొన్నే సిద్దులు



**నర్మెట్ట, అక్టోబర్ 31, మనం న్యూస్ :** నర్మెట గ్రామానికి చెందిన కొన్ని సిద్ధులు ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ నాయకులు కుమ్మరి కుమ్మరుల ముద్దుబిడ్డ కుమ్మర్ల సమస్యలపై రాజకీయ సామాజిక సేవా రంగాలలో చురుకుగా పాల్గొని తనదైన పాత్ర పోషిస్తున్నందున కుమ్మర్ల సంఘం జిల్లా రాష్ట్ర నాయకులు అతని సేవలను గుర్తించి మంగళవారం రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షునిగా ఆయనను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ రాష్ట్ర కొమ్మరల సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ఆకారమోహన్ గౌరవ అధ్యక్షులు కోడూరు చంద్రయ్య రాష్ట్ర అధ్యక్షులు నిలిగొండ లక్ష్మణ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏనుగుతల యాదగిరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## రామప్ప పై స్టేట్ లెవెల్ హెరిటేజ్ మేనేజ్మెంట్ కమిటీ సమావేశం



**ములుగు, అక్టోబర్ 31, మనం న్యూస్ :** అక్టోబర్ 31 వ తేదీన శైలజ రామయ్య అయ్యర్ ఐఏఎస్ ప్రిన్సిపల్ సెక్రటరీ, కల్చర్ టూరిజం అండ్ యూత్ అడ్వాన్స్మెంట్ అధయక్షతన రాష్ట్ర స్థాయి హెరిటేజ్ మేనేజ్మెంట్ కమిటీ రెండవ సమావేశం రామప్ప పై యునెస్కో కు పంపవలసిన తుది నివేదిక లో పొందుపర్చ వలసిన అంశాలపై చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో ఈల త్రిపాఠి, కలెక్టర్ రామప్ప బౌండరీ పరిధిని యునెస్కో షరతులకు అనుగుణంగా పెంచడానికి, పాలంపేట ప్రత్యేక డెవలప్మెంట్ అథారిటీ పరిధిని దాని బాధ్యతలను నిర్వచించడానికి చర్యలు తీసుకుంటారని చెప్పారు. మనోహర్ ఎండి, టూరిజం డెవలప్మెంట్ కార్పరేషన్ పర్యాటక అభివృద్ధి ప్రణాళికను ఆమోదం కొరకు నవంబర్ 30 లోగ సబ్మిట్ చేస్తారని తెలియచేశారు. ఆర్క్యాలోజికల్ సర్వే ఆఫ్ ఇండియా కామేశ్వరాలయ పునరుద్ధరణకు సంబంధించిన నివేదికను అందచేయవలసిందిగా కోరారు. కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ప్రతినిధి శ్రీధర్ రావు కంపారిటివ్ స్టడీ రిపోర్ట్ నీ డిసెంబర్ 30 లోపు పూర్తి చేయబడుతుంది అని చెప్పారు. డైరెక్టర్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ వారు రామప్ప పరిధిని సర్వే ద్వారా నోటిఫై చేయుటకు చర్యలు చేపట్టాలని దేవాదాయ శాఖ నిరంతరం టూరిస్టులనీ ఆకర్షించే విధంగా నూతన కార్యక్రమాలను చేపట్టాలని అదే విధంగా రామప్ప విశిష్టతని తెలుపుతూ హైదరబాద్ ఎయిర్పోర్ట్ నుండి, వరంగల్ రైల్వే స్టేషన్ నుండి పాలంపేట వరకి సైనేజీ బోర్డులని టూరిజం శాఖ వారు ఏర్పాటు చేయాలని ప్రిన్సిపల్ సెక్రటరీ ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్క్యాలజి డిపార్ట్మెంట్ నుండి నారాయణ , టూరిజం ఎంపీ మనోహర్, టౌన్ ప్లానింగ్ నుండి దేవేందర్, అడిషనల్ కలెక్టర్ ములుగు వెంకన్న, సూర్యనారాయణ మూర్తి కన్సల్టెంట్, ఏఎస్ఐ హెరిటేజ్ తెలంగాణ టూరిజం శాఖ అధికారులు పాల్గొన్నారు.

## పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా ప్రజలు సహకరించాలి : ఎస్పీ



**జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 31, మనం ప్రతినిధి :** సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రజలు సహకరించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. మంగళవారం భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలయిన వెలిశాల, చింతకుంటరామయ్యపల్లి, చల్లగరిగ, గోరికొత్తపల్లి పోలింగ్ కేంద్రాలను ఎస్పీ సందర్శించి ప్రజలకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ గ్రామస్తులతో మాట్లాడుతూ ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులకు సహకరించాలని పేర్కొన్నారు.

# కడియం గెలుపు కోసం సైనికులుగా పనిచేస్తాం

### కడియం శ్రీహరిని కలిసిన బిఆర్ఎస్వీ విద్యార్థి నాయకులు



**స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 31, మనం న్యూస్ :** స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ ఇంచార్జి లకావత్ చిరంజీవి నాయక్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన ఎమ్మెల్సీ, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరిని తన నివాసంలో బిఆర్ఎస్వీ మండల అధ్యక్షులు, ముఖ్య నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి వారికి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బిఆర్ఎస్వీ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జి లకావత్ చిరంజీవి నాయక్ మాట్లాడుతూ మన రాష్ట్రంలో అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏ ఒక్క రాష్ట్రంలో కూడా అమలు కావడం లేదని, దేశానికి ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం ముందు వరుసలో నిలిచిందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కడియం శ్రీహరిని అత్యదిక భారీ మెజారిటీతో గెలిపించి, ముఖ్యమంత్రి కెసిఆర్ కి బహుమతిగా అందజేస్తామని, అదే విధంగా లక్షా మెజారిటీ లక్ష్యంగా విద్యార్థి నాయకులుగా పని చేస్తామని తెలిపారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి చేస్తున్న పనులు గ్రామ గ్రామానికి, ఇంటింటికీ ప్రజలలో తీసుకెళ్తామని, ఎన్నికల ప్రచారంలో సైనికులుగా మేము మీ తోడు ఉంటామని అన్నారు. కడియం శ్రీహరిని కలిసిన ఉమ్మడి వరంగల్ జిల్లా బిఆర్ఎస్వీ అధ్యక్షుడు కందుకూరి ప్రభాకర్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, ఘనపూర్ మండల బిఆర్ఎస్వీ అధ్యక్షుడు బోంకూరి మహేష్, పిట్టల అనిల్, ధర్మసాగర్ మండల అధ్యక్షుడు ఆకారపు మహేష్, రఘునాదపల్లి మండల అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీధర్, వేలేరు మండల అధ్యక్షుడు బంక శ్రీనివాస్, కొలకొల మనోజ్, వినయ్, జయంత్, దినేష్ వీరితో పాటు మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బంగపడ్డ నమిండ్ల శ్రీనివస్

### -వర్ధన్నపేట కాంగ్రెస్ ఇంచార్జి ప్రెస్ మీట్



**వర్ధన్నపేట, అక్టోబర్ 31, మనం న్యూస్ :** అధిష్టానం ప్రకటించిన రెండవ జాబితాలో పేరు లేకపోవడంతో బంగపడ్డ నమిండ్ల శ్రీనివాస్ ఉదయపూర్ డిక్లరేషన్ విస్మరించి కొత్తవారికి టికెట్ ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీలో 1985 లో హయగ్రీవ చారి హయాంలో నా ప్రసనం మొదలైంది.. సుమారు 13 సంవత్సరాలు పాటు మండల అదక్షన్ని గా చేశాను ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గా ఎన్నో దళిత చైతన్య యాత్రలు చేశాం.. పార్టీ చెప్పిన విధానాలకు కట్టుబడి పని చేశాను రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి, బట్టి విక్రమార్క పాద యాత్రలో నేను కార్యకర్తగా పని చేసిన కాంగ్రెస్ పార్టీ లో నేను ఎన్నో సభ్యతలు చేపట్టాం.. కేంద్రం వర్ధన్నపేట అభ్యర్థి నువ్వే అని చెప్పింది... కాంగ్రెస్ పార్టీలో ఐదు సంవత్సరాలు పనిచేసిన వారికి ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ ప్రకటిస్తాం అన్న అధిష్టానం వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన కేఆర్ నాగరాజు ఎక్కడ పనిచేశారు. నిన్న కాక మొన్న వచ్చిన వారికి టికెట్స్ ఇచ్చింది.. అధిష్టానం, కార్యకర్తలు నిర్ణయం మేరకు తదుపరి కార్యాచరణ చేపడతాం.. ఈ కార్యక్రమంలో టీపీసీసీ జాయింట్ సెక్రటరీ మార్నేని వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు రుపిరెడ్డి సాయి రెడ్డి, గంగుల శ్రీనివాస్ రెడ్డి, కట్కూరి రమేష్, కర్ర శ్రీనివాస్ రెడ్డి, నక్క కొమురవెల్లి యాదవ్. జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నరుకుడు వెంకటయ్య.జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎర్ర ప్రకాష్.వర్ధన్నపేట నియోజకవర్గ ఎసి సెల్ చైర్మన్ నందిపక భాస్కర్, వరంగల్ జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్రబోయిన సంబరాజు, నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ పుట్ట తిరుపతి, జిల్లా ఏస్సీ సెల్ కార్యదర్శి దాబ్బేటా నర్సయ్య, హాసన్‌పర్తి మండల అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి. కాజిపేట్ మండల అధ్యక్షులు తోట్ల రాజు.వర్ధన్నపేట మండల అధ్యక్షులు జక్కి శ్రీకాంత్. పర్వతగిరి మండల అధ్యక్షులు అబ్రపురి వెంకటేశ్వర్లు, ఐనవోలు మండల అధ్యక్షులు సమ్మెట మహేందర్ గౌడ్, ఖిలా వరంగల్ మండల అధ్యక్షులు వడ్డెపల్లి ప్రకాష్. వరంగల్ మండల అధ్యక్షులు జన్ను సుధాకర్, హసన్‌పర్తి మండల యూత్ అధ్యక్షులు సౌరం చరణ్, వర్ధన్నపేట మహిళా అధ్యక్షులు కర్ర మాలతీ రెడ్డి, హాసన్‌పర్తి మహిళా అధ్యక్షులు జోరుక పూలమ్మ, పర్వతగిరి మహిళా అధ్యక్షులు మసాని సువర్ణ, ఐనవోలు మహిళా అధ్యక్షులు ఇల్లందుల ఎలీషా, 2వ డివిజన్ అధ్యక్షులు పొన్నాల రఘు, సట్ల సాధనధం, రాజారాపు స్వామి. సంఘాల ప్రేమ్, మండల ప్రధాన కార్యదర్శి కుస చిరంజీవి రెడ్డి, ఐనవోలు మండల అధికార ప్రతినిధి కొత్తూరి సునీల్, మండల కార్యదర్శి పల్లపు రాజు.మండల కార్యదర్శి గడ్డం రమేష్ మండల ఏస్సీ అధ్యక్షులు యకరా సాంబయ్య, బీసీ సెల్ అధ్యక్షులు రావుల రవికుమార్, జిల్లా నాయకులు తాళ్లపెల్లి వెంకట నారాయణ, మండల ఏస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఆరూరి అశోక్, ఐనవోలు గ్రామపర్టీ అధ్యక్షులు బరిగేల భాస్కర్, కక్కిర్యాల పల్లి గ్రామపర్టీ అధ్యక్షులు పైండ్ల సంపత్, గుండెపు వెంకన్న, కట్టబోయిన రవి.మహేందర్, మంచే రాజు, తిరుపతి, నియోజకవర్గ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి




**చిల్పూర్, అక్టోబర్ 31, మనం న్యూస్ :** ప్రజాస్వామ్యంలో విలువైనది ఓటు హక్కు మాత్రమేనని, అలాంటి ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగము చేసుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు పిలుపు నిచ్చారు. ఓటు హక్కు వినియోగంపై డివిజన్ కేంద్రంలో మంగళవారం స్థానిక బస్టాండ్ వద్ద కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, పౌర సమాచార శాఖ అధికారుల ఆదేశానుసారం ఓటు హక్కు అవగాహనపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు సాంస్కృతిక కళాకారులు తెలిపారు. అందులో భాగంగానే మంగళవారం స్థానిక బస్టాండ్ పరిసర ప్రాంతంలో ఓటు హక్కు పై ప్రజలను చైతన్య పరిచే విధంగా కార్యక్రమం నిర్వహించినట్లు వారు తెలిపారు. కళాకారులు ఆట, పాట, మాటలతో ప్రజలను చైతన్యం చేస్తూ ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో పిన్నమల్ల సాంబయ్య, గడిపే బాలయ్య, తిప్పర్తి శ్రీనివాసులు, బొమ్మెర రవి, భావన్లపల్లి చిరంజీవి, ముక్కెర సంపత్ కుమార్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం




**వర్ధన్నపేట, అక్టోబర్ 31, మనం న్యూస్ :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో జాతీయ రహదారిపై ముందు వెళ్తున్న లారీ సడన్ గా బ్రేక్ వేయడంతో వెనుక వచ్చిన ఆర్టీసీ బస్సు లారీని వెనుక నుంచి ఢీ కొట్టడంతో ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న ఐదుగురు ప్రయాణికులకు స్వల్ప గాయాలు అయ్యాయి. వివరాలు తెలియాల్సి ఉంది.

## శాసనమండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్ ను కలిసిన ముదిరాజులు




**చిల్పూర్, అక్టోబర్ 31, మనం న్యూస్ :** చిల్పూర్ మండలానికి చెందిన ముదిరాజ్ మహాసభల మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం శాసన మండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. మహాసభల మండల అధ్యక్షుడు నీల రాజు ఇటీవల కాలంలో జిల్లా పారిశ్రామిక సంఘం చీఫ్ ప్రమోటర్ గా నియమితులు కాగా, మండల ముదిరాజ్ మహాసభల నూతన కార్యవర్గం బండా ప్రకాష్ ను కలిశారు. ఈ సందర్భంగా జిల్లా చీఫ్ ప్రమోటర్ నీల రాజు మాట్లాడుతూ ముదిరాజుల భవిష్యత్తు ప్రణాళికను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వపరంగా అన్ని విధాల ఆదుకునే విధంగా కృషి చేయాల్సిందిగా మండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్ ను కోరినట్లు ఆయన తెలిపారు. ముదిరాజ్ కులస్తులు ఆర్థిక రంగంలో వెనుక బాటలో ఉన్నారని, అలాంటి కుటుంబాలకు వెన్నుదన్నుగా ఉంటూ బంగారు భవిష్యత్తుకు పునాది వేయాల్సిందిగా బండ ప్రకాష్ ను కోరినట్లు ముదిరాజ్ మహాసభ మండల సంఘం తెలిపారు. మండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్ ను కలిసిన వారిలో నూతనంగా ఎన్నికైన ముదిరాజ్ మహాసభల మండల ఉపాధ్యక్షులు శాగ నగేష్, ప్రచార కార్యదర్శి కొత్తపల్లి యాకరాజు, ముదిరాజ్ సంఘం చిన్న పెండ్యాల గ్రామ శాఖ గౌరవ అధ్యక్షులు సాగ శ్రీనివాస్, కార్యదర్శి ఈర్ల రాజు, డైరెక్టర్లు శాగ రమేష్, పుప్పాల రవి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని ఇందిరాగాంధీకి ఘన నివాళులు



**శాయంపేట, అక్టోబర్ 31, మనం న్యూస్ :** మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 39 వ వర్ధంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ ఆధ్వర్యం లో మంగళవారం ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు బుచ్చిరెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చిన గొప్ప నాయకురాలు ఇందిరా గాంధీ అన్నారు. ముఖ్యంగా దళితుల అభివృద్ధి కోసం ప్రభుత్వ భూములను పంచిపెట్టిన గొప్ప ధీరశాలి పేద ప్రజల కోసం బ్యాంకులను జాతీయం చేసి వారి అభ్యున్నతి కోసం పాటుపడిన మహోన్నతమైన వ్యక్తి దేశం కోసం తన ప్రాణాలను అర్పించిన వీరవనిత ఇందిరా గాంధీ వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు చిందం రవి తడుక కుమారస్వామి రఫీ మారపల్లి రాజేందర్ కట్టయ్య రాజు మార్కండేయ రాజయ్య శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి...

### అవగాహన కల్పించిన డిఎస్పి అడ్డూరి రాములు.



**టేకుమట్ల, అక్టోబర్ 31, మనం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం వెలిశాల గ్రామంలో ఎన్నికల నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించారు ఈ అవగాహన కార్యక్రమంలో డిఎస్పి అడ్డూరి రాములు మాట్లాడుతూ ఓటు హక్కు రావడం అనేది గొప్ప విషయం ప్రతి ఓటరు ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకోవాలి మీ గ్రామంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగాప్రజలు ప్రజాప్రతినిధులు సహకరించాలి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినట్లయితే చట్టరీత్యా చర్య తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు ఈ యొక్క కార్యక్రమంలో సిఐ దాసరపు వేణు చందర్ ఎస్సై గట్ల సుధాకర్ కానిస్టేబుల్ సుమన్ గ్రామ సర్పంచ్ చింతలపల్లి విజయ స్వామి రావు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఇద్దరు గండ్రలను నమ్మొద్దు..

**- బీజేపీనే ఆదరించి గెలిపించాలె..**

**- బీజేపీ అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి..**



జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 31, మనం ప్రతినిధి : భూపాలపల్లి నియోజకవర్గంలో ఇద్దరు గంద్ర లను నమ్మొదని, బీజేపీని మాత్రమే ఆదరించి గెలిపించాలని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో అర్బన్ అధ్యక్షులు సామల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కమలం పువ్వు గుర్తుకు ఓటేసి నన్ను గెలిపిస్తే భూపాలపల్లి జిల్లాకు రైల్వే లైన్ తెప్పిస్తానని హామి ఇచ్చారు. భూపాలపల్లిలో సింగరేణి కార్మికులకు, వారి కుటుంబాల పిల్లలకు జెన్కో కుటుంబాల యువతి, యువకులకు మైనింగ్ కాలేజీలు, ఇంజనీరింగ్ కాలేజీలు తప్పకుండా తీసుకొస్తానని అన్నారు. నియోజకవర్గ ప్రజలకు సింగరేణిలో గాని, జెన్కోలో గాని ఉద్యోగాలు నియోజకవర్గ ప్రజలకే వచ్చే విధంగా కృషి చేస్తానని చెప్పారు. ఆ ఇద్దరు దొంగల నుండి నియోజకవర్గాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు కన్నం యుగదీశ్వర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెల్లంపల్లి పాపయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల గణపతి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు దొంగల రాజేందర్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు వేశాల సత్యవతి, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బట్టు రవి, జిల్లా కార్యాలయం కార్యదర్శి ఉనుకొండ రామకృష్ణ, జిల్లా ప్రచార కార్యదర్శి రఘునాథ రెడ్డి, సహా ప్రచార కార్యదర్శి దొంగల కుమార్, భూపాలపల్లి రూరల్ మండల అధ్యక్షులు ఇచ్చంతుల విష్ణు, అర్బన్ ప్రధాన కార్యదర్శి తుమ్మేటి రామ్ రెడ్డి, అర్బన్ ఉపాధ్యక్షులు జోడు కృష్ణ కాంత్, కోరె సుధాకర్, మామిడి పవన్, ఊరేటి మునేందర్, చీర్ల అశోక్ రెడ్డి, పురుషోత్తం, భాగ్య, పద్మ సురేష్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**లింగాల ఘనపురం, అక్టోబర్ 31, మనం న్యూస్ :** మండలంలోని మాణిక్యపురం గ్రామంలో బిజెపి గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఇటీవల చనిపోయిన ఎల్లమ్మ కుటుంబాని ఓదార్చి యాభై కిలోల బియ్యంను ఆర్థిసహాయంగా అందజేశారు, ఈ కార్యక్రమంలో బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ దూసరి విజయ్ కుమార్,ఓబీసీ మోర్చ మండల అధ్యక్షులు చౌదరిపల్లి సతీష్, గ్రామ శాఖ అధ్యక్షులు బండ ఆంజనేయులు, గంగుల వినయ్ బాలు, చాపల నరసయ్య,ఆటో చాపర్ నరసయ్య, గ్రామ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# ప్రజా దీవెన పాద యాత్రలో పాల్గొన్న నాయిని రాజేందర్ రెడ్డి

**-పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్**



**హనుమకొండ, అక్టోబర్ 31, మనం న్యూస్ :** వరంగల్ పశ్చిమ నియోజక వర్గం హన్మకొండ 50 వ డివిజన్ జులై వాడ రాక్ హాస్పిటల్ జెండా, గ్లోబల్ స్కూల్, మస్జిద్ ఏ అక్ష, వెంకటేశ్వర స్వామి టెంపుల్, కెజివిన్ ఫంక్షన్ హాల్, పోస్టల్ కాలనీ, ఖుబా మస్జిద్, (ఆంజనేయ స్వామి టెంపుల్) మీదుగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి ప్రజా దీవెన పాద యాత్ర సాగింది. ఈ పాదయాత్రలో మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ పాల్గొని యాత్రకు సంఘీభావం తెలిపారు. రాష్ట్రంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి కార్యకర్త, వారి జెండా అజెండా కాంగ్రెస్ పార్టీని గెలిపించడమే లక్ష్యంగా పెట్టుకోవాలి. తెలంగాణాలో అభివృద్ధి జరిగిందంటే అది కేవలం ఒక కేసిఆర్ కుటుంబానికే జరిగింది. బిఆర్ఎస్ పాలనలో తెలంగాణాలో అభివృద్ధి అంత ఒక కేసిఆర్ కుటుంబానికే పరిమితమైంది. నీళ్ళు, నిధులు, నియమాకాలంటూ అధికారంలోకి వచ్చాక వాటిని పూర్తిగా విస్మరించింది. మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టివేశారు. మ్యానిఫెస్టోలో దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాలకు ఇచ్చిన హామీలను పక్కన పెట్టి ఆర్భాటాలు, అబద్దాలు మాయమాటలతో పరిపాలన కొనసాగితున్నారు. అమరుల ఆశయాలను తుంగలో తొక్కి అధికారాన్ని అడ్డుపెట్టుకొని కమీషన్ల రూపంలో అక్రమంగా కోట్లాది రూపాయలు కూడబెట్టిండు కేసిఆర్ దొర గడీల పాలనా కొనసాగిస్తున్నాడు. ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీలను గద్దె దించాల్సిన అవసరం ఉంది. ఈ తొమ్మిదిన్నర ఏండ్లలో ప్రజల దగ్గర నుండి దోచుకోవడం, భూకబ్జాలు చేయడంతోనే వారికి సమయం సరిపోయింది. ఇక ప్రజల కష్టాలు తీర్చడానికి సమయం ఎక్కడ ఉన్నది ఈ బిఆర్ఎస్ నాయకులకి. ఉద్యమ పార్టీ నుండి వచ్చాడని ప్రజలు పలుమార్లు ఎమెమ్లవ్యే గా గెలిపిస్తే ప్రజలకు చేసిన అభివృద్ధి శూన్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు మహమ్మద్ అఫ్సర్, బండారి జనార్ధన్ గౌడ్, శ్రీధర్ రెడ్డి, నాగపురి దయాకర్, బషీర్, ఎంపి ఆనంద్, నల్ల సత్యనారాయణ, మీర్జా అజీజ్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# గొర్లు బర్లు కాదు ముఖ్యమంత్రి సీటు కావాలి



**పరకాల, అక్టోబర్ 31, మనం న్యూస్ :** బీసీలకు గొర్లు, బర్లు కాదు ముఖ్యమంత్రి సీటు కావాలని పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి డిమాండ్ చేశారు. పరకాల పట్టణంలో బీసీ ఆత్మీయ సమ్మేళనం లలిత కన్వెన్షన్ హాల్లో మంగళవారం బిజెపి పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, దేవు సాంబయ్య, మంద ఐలయ్య, డాక్టర్ కాళి ప్రసాద్ రావు, డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో ఒక పేరు సంపాదించుకున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బీసీ బిడ్డ అవడం గర్వకారణం అని అన్నారు. రాబోయే ఎన్నికల్లో రెడ్డి వర్గానికి చెందిన ఇద్దరు వ్యక్తులు కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేస్తున్నారని వారిపై మన బీసీ బిడ్డ బిజెపి పార్టీ పోటీ చేస్తున్నారని మనందరి ఓటు బీసీ బిడ్డకు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. పరకాల గడ్డ బిసి అడ్డ అని చాటాలని బిసి ప్రజలను కోరారు. శ్రీశ్రీ అన్నట్లు ముఖ్యమంత్రి పదవికి రిజర్వేషన్ ఎందుకు లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఓటు వేస్తే నల్గొండ రెడ్డి, ఇంకా ఏదో రెడ్డి ముఖ్యమంత్రి అవుతాడు. కానీ బీసీ బిడ్డ ముఖ్యమంత్రి అవుతాడా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే కల్వకుంట్ల కుటుంబానికి ఓటు వేసినట్లు అని కెసిఆర్, కెసిఆర్ కొడుకు ,తర్వాత మనుమడు ముఖ్యమంత్రి అవుతాడు కానీ మన బీసీ ముఖ్యమంత్రి చేసే దమ్ము ధైర్యం టిఆర్ఎస్ పార్టీకి ఉందా అని ప్రశ్నించారు. తెలంగాణలో ఒకే ఒక పార్టీ బీసీ ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించడం ఆ పార్టీ మన బిజెపి పార్టీ అవడం గర్వించదగ్గ విషయమని, మనందరం బిసి ముఖ్యమంత్రి కోసం మన పరకాలలో బీసీ ఎమ్మెల్యే కోసం కష్టపడాలని కోరారు. నేడు పరకాలలో ఒక రెడ్డి బీసీలకు అన్యాయం చేశాడని ఇంకో రెడ్డి దగ్గర పోతున్న రాజకీయ నాయకులరా అమ్ముడుపోయే సంస్కృతిని వదిలేయాలని మనందరం బీసీ బిడ్డని గెలిపించుకుంటే ఎవరి దగ్గర అన్యాయని గురికామని గుర్తు చేశారు. అగ్రవర్ణాల మాటలకు తలోగి బీసీలకు అన్యాయం చేస్తామా కాపాడుకుంటామా మనందరం ఐకమత్యంతో ఉంటే మన బీసీ బిడ్డ ఇక్కడ ఎమ్మెల్యేగా ,అక్కడ ముఖ్యమంత్రిగా గెలుపొందుతాడని బీసీల అందరం ఐకమత్యంగా బీసీలకు ఓటేద్దామని పిలుపునిచ్చారు.పరకాల ఎమ్మెల్యే ధర్మారెడ్డి డబ్బులు పంచే విష సంస్కృతిని ఓడించాలని డాక్టర్ కాళీ ప్రసాద్ రావు పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణలో 8 శాతం ఉన్న అగ్రవర్ణాలు రాష్ట్రాన్ని దోపిడీ చేస్తుంటే బీసీ సామాజిక వర్గం వారికి తొత్తులుగా ఉండడం అవసరమా అని ప్రశ్నించారు.

# మండలంలో జోష్ తగ్గిన బీజేపీ

**లింగాల ఘనపురం, అక్టోబరు 31, మనం న్యూస్ :** ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో బిఆర్ఎస్, కాంగ్రేస్ పార్టీల నాయకులు, కార్యకర్తలు గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ మాపార్టీ గుర్తుకు ఓటు వేయాలని జోరుగా ప్రచారం కొనసాగుతున్న, బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు సైతం ఏలాంటి ప్రచారం చేయకపోవటం పట్ల మండలంలో గమనార్థం మారింది, ఎన్నికల ముందు మండలంలో జోష్ గా పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు, ఎన్నికల సమయంలో ఎందుకు దూరంగా ఉంటున్నారోని మండలంలో ఓ ప్రశ్నగా మారింది, అభ్యర్థి ప్రకటించే విషయంలో అధిష్టానం సరైన నాయకుని ఎంచ్చుకోలేపోవటమే కారణమా?లేక బీజేపీ మండలపార్టీలో గ్రూప్ రాజకీయాలు ఏమైనా ఉన్నాయా? అని గ్రామాలలోని బీజేపీ కార్యకర్తలలో చర్చగా మారింది,ఓవైపు అన్ని నియోజకవర్గంలో అభ్యర్థులతో కలిసి ఆయా మండలాల నాయకులు కార్యకర్తలు జోరుగా ప్రచారం నిర్వహిస్తునప్పటికి లింగాల ఘనపురం మండలంలో మాత్రం పార్టీ నీరు గారుస్తుంది,ఏదేమైనా ఎప్పటికైనా మండల నాయకులు, నియోజకవర్గం,జిల్లా నాయకులు కలిసి కట్టుగా పనిచేసి ప్రధానమంత్రి మోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల దృష్టికి తీసుకుపోయి,విజయం సాధించేందుకు కృషి చేయాలని కార్యకర్తలు కోరుతున్నారు.

కంట్రోల్ నెట్ (సికింద్రాబాద్ )టికేట్ అడుగుతే స్టేషన్ ఘనపూర్ ఇచ్చారు..విజయరామారావు

బీజేపీ పార్టీ అధిష్టానంకు కంట్రోల్ నెట్ టికెట్ కేటాయించామని ఇక్కడ నాకు తెలిసిన బంధువులు,మిత్రులు, సొంత ఇల్లు కూడా ఉందని చేప్పటం జరిగింది, కానీ అధిష్టానం మాత్రం నాకు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం టికెట్ ఇస్తామని అక్కడినుండే బరిలో ఉండాలని అన్నారు , వారి ఆదేశాల మేరకే ఇక్కడికి రావటం జరిగింది, నేను కోరుకున్నది కాదని అని మాజీ మంత్రి, బీజేపీ అభ్యర్థి గుండె విజయరామారావు ఓ ప్రకటనలో తేలిపారు,పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎన్నికలల్లో కలిసి కట్టుగా పనిచేసి నియోజకవర్గం గడ్డపై బీజేపీ జెండా ఎగరవేయాలని కోరారు

## తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్



**ములుగు, అక్టోబర్ 31, మనం న్యూస్ :** మంగళవారం జిల్లా ఎన్నికల అధికారిణి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ములుగు నియోజకవర్గ పరిధిలో గల మహబూబాబాద్ జిల్లా గంగారం మండల తహసిల్దార్ కార్యాలయంను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఏఎంఎఫ్, షాడో ప్రాంతాలు, రూట్ మ్యాప్‌లు, కమ్యూనికేషన్ ప్లాన్‌పై సమీక్షించారు. అనంతరం గంగారాం పోలింగ్ స్టేషన్‌ను సందర్శించారు. పోలింగ్ పర్సన్స్ ఏర్పాట్లపై సెక్టోరల్ అధికారులు, ఎంపిడిఓ కు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాము తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థుల్లో విద్యాలక్ష్యాల సాధనకై సమిష్టిగా శ్రమించాలి

### -మాజీ ఎంపిపి కాటిపెల్లి గంగారెడ్డి



**మనం న్యూస్ రాయికల్ ,అక్టోబర్ 28 :** తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తమ విద్యార్థుల్లో విద్యాలక్ష్యాల సాధనకై సమిష్టిగా శ్రమించాలని రాయికల్ మండల పరిషత్ మాజీ అధ్యక్షులు కాటిపెల్లి గంగారెడ్డి అన్నారు.శనివారం రోజున రాయికల్ మండలంలోని ఇటిక్యాల ఉన్నత పాఠశాలలో తల్లి దండ్రుల ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులను సక్రమంగా బడికి పంపించాలని వారిలో మంచి అలవాట్లు పెంపొందించాలని అన్నారు.ప్రధానోపాధ్యాయులు యస్ సదాశివ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యామంత్రిత్వశాఖ దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులందరికీ పదకొండు అంకెలతో కూడిన ఎపిఎఆర్ ఐడి అందిస్తుందని ఈ నెంబర్ తో విద్యార్థులకు పలు రకాల ప్రయోజనాలున్నాయని తెలిపారు.తల్లిదండ్రులు తమ సమ్మతి తెలుపాలని కోరారు.ఈ సమావేశంలో గ్రామనాయకులు సామల్ల వేణు, కొమ్ము ఆదిరెడ్డి ,యస్ యం సి చైర్మన్ ఒర్సు వెంకటస్వామి, ఉపాధ్యాయులు గాజెంగి రాజేశం ,ముక్కెర శేఖర్ ,చెరుకు మహేశ్వర శర్మ ,ఎద్దండి రమేష్, శాంతాకుమారి ,జియావోద్దీన్, పి.హన్మంతరావు ,వి.సంపత్ కుమార్ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన డాక్టర్ గోలి మోహన్

### -బిఎస్‌పిలో చేరుతున్నట్లు ప్రకటన

**మనం న్యూస్ వేముల వాడ, అక్టోబర్ - 28:** వేముల వాడ పట్టణానికి చెందిన డాక్టర్ గోలి శనివారం బి ఆర్ ఎస్ పార్టీకి రాజీనామా చేసారు. ఈ నెల 30 తారీకున ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో బి ఎస్ పి లో చేరుతున్నట్లు తెలిపారు. తాను బి సీ వర్గానికి చెందిన వాడిని కాబట్టే తనకు కె సీ ఆర్, కె టీ ఆర్ లు టికెట్టు కేటాయించ లేదని, ముక్కు మొకం తెలియని వాళ్ళను తీసుకచ్చి నియోజకవర్గం ప్రజలకు రుద్దు తున్నారని అన్నారు. వేములవాడ నియోజకవర్గం అభివృద్ధి జరగాలంటే చదువుకున్న తన లాంటి వారిని గెలిపించాలని డా" గోలి మోహన్ అన్నరు. ఎస్ సీ, ఎస్టీ, బీ సీ, మైనారిటీ లు ప్రజలందరూ ఆశీర్వదించాలని గోలి మోహన్ కోరారు.

# ఎన్నికల ప్రక్రియలో అధికారుల పాత్ర కీలకం



**జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 31, మనం ప్రతినిధి :** ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో పోలింగ్ అధికారులదే కీలకపాత్ర ఉంటుందని, బాధ్యతాయుతంగా, నిబద్ధతతో పిఓ, ఏపిఓ, ఓపిఓలు సమన్వయంతో ఎన్నికల నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మాంటిస్సోరి ప్రైవేటు పాఠశాల, ప్రభుత్వం డిగ్రీ కాలేజీలలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు చేయవలసిన విధులపై మాస్టర్ ట్రైనర్స్ చే నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా పాల్గొని వారికి పి.పి.టి. ద్వారా శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి పొరపాట్లు జరుగకుండా, ఇబ్బందులు లేకుండా సజావుగా ఎన్నికలు జరిగేందుకు పోలింగ్ అధికారులు కృషి చేయాలని, అందుకు కావాల్సిన అన్ని విషయాలపై అవగాహన కల్పించడం కోసం ఇప్పటికే మాస్టర్ ట్రైనర్స్ చే శిక్షణ తరగతులు ని ం ్ వ ఎ ి ా ం చ ్ డ ్ ం జరుగుతుందన్నారు.పోలింగ్ కు ఒకరోజు ముందు, పోలింగ్ రోజు, పోలింగ్ అధికారులు తీసుకోవాల్సిన చర్యలు, విధులు ఏమిటి అనేది స్పష్టంగా తెలుసుకోవాలని, ఎన్నికల నిబంధన ప్రకారం విధులు నిర్వహించాలన్నారు. పోలింగ్ రోజు పోలింగ్ ప్రారంభానికి 90నిమిషాల ముందు అన్ని పార్టీల ఏజెంట్ల సమక్షంలో మాక్ పోల్ నిర్వహించాలన్నారు. ఓటరు జాబితాలో పోస్టల్ బ్యాలెట్, చనిపోయిన వారి వివరాలు, తదితర వివరాలను మార్క్ చేయబడి ఉంటుందని ఓటు వేయడానికి వచ్చే ఓటరు వద్ద నుండి మొదటి ప్రాధాన్యత ఎపిక్ కార్డు తో 12 రకాల ఇతర ప్రభుత్వ గుర్తింపు పొందిన కా ం ్ ు ్ల ల న ు వినియోగించుకోవచ్చన్నారు.పోలింగ్ కు ఒక రోజు ముందు పోలింగ్ సామాగ్రి తీసుకున్న తర్వాత పోలింగ్ కేంద్రంలో కావలసిన ఏర్పాట్లను అన్ని పూర్తి చేసుకొని సిద్ధంగా ఉండాలని అన్నారు. ఎన్నికల విధులకు సంబంధించి ప్రతి విషయాలు బుక్ లెట్ రూపంలో అందించడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, డీఈవో రామ్ కుమార్, నోడల్ ఆఫీసర్, డి.పి.ఓ. అశాలత, డిఎఫ్ఓ అవినాష్, జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్స్, జిల్లా అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

### రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న

# కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర





**జఫర్‌గడ్, అక్టోబర్ 31, మనం న్యూస్ :** జాఫర్‌గడ్ మండల పరిధిలోని హిమ్మత్ నగర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజలు తమ బాదను ఇందిర కు మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు ఇప్పటివరకు ఏమి పట్టించుకోలేదని మాకు సరైన రోడ్డు సౌకర్యం లేదని, ఇండ్లు కట్టియ్యలేదని, విద్యార్థులకు సరైన పాఠశాల, ప్రభుత్వా దవఖాన కూడా లేదు, డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరించాలని, ఆనాడు కాంగ్రెస్ హయాంలో కేటాయించిన ఇండ్ల స్థలాలను మళ్లీ అక్కడ నివసిస్తున్న ప్రజలకే కేటాయించాలని కోరారు. ఇవన్నీ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే నెరవేరుతాయని, ఆనాడు కాంగ్రెస్ సమయంలో కట్టించిన ఇందిరమ్మ ఇండ్లలోనె ఉన్నాము అని తెలిపారు. అనంతరం సింగపురం ఇందిర మాట్లాడుతూ కేసిఆర్ ప్రతి రంగాన్ని దోచుకోవడం దాచుకోవడమే తప్ప సామాన్య ప్రజలకు ఈ ప్రభుత్వం వల్ల ఎలాంటి ఉపయోగం లేదని అన్నారు. ఆనాడు కాంగ్రెస్ పార్టీ ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేసింది కానీ నేడు కేసీఆర్ ప్రభుత్వం 9 సంవత్సరాలు గడిచినా రైతులుకు పూర్తిగా రుణమాఫీ చేసిన దాఖలు లేవు కొత్తగా ఋణాలు ఇచ్చిన సందర్భం లేదు ఆనాడు రైతులకు సబ్సిడీ కింద ఎరువులు, వ్యవసాయ పనిముట్లు, డ్రిప్ పైపులు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది. గత సంవత్సరం ఎన్నికల సమయంలో రాజయ్యను గెలిపించండి జఫర్గడ్ మండలాన్ని వరంగల్లో కలుపుతానని మాట ఇచ్చిన ఈ ఐదు సంవత్సరాలలో కలపడానికి ఏ అడ్డంకులు ఉన్నాయో తెలిపిన తర్వాతనే ఈ మండలంలో అడుగు పెట్టాలి, ఇన్ని రోజులు గన్‌పూర్ నియోజకవర్గంలోని సమస్యల పట్ల ఆలోచన లేకుండా ఇప్పుడు నాకు ఓటేయండి అభివృద్ధి చేస్తానని అనడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. కాబట్టి కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు ఎల్లయ్య, జగదీష్ రెడ్డి, దిలీప్, శిరీష్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బిక్షపతి, వెంకటేశ్వర్ రెడ్డి, కోరుకొప్పుల మహేందర్, నాగన్న లతోపాటు వివిధ గ్రామాలకు చెందిన గ్రామ శాఖ అధ్యక్షులు, మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, మహిళా నాయకురాలు, యువజన నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన తహసీల్దార్

**మనం న్యూస్ ఇబ్రహింపట్నం అక్టోబర్ (28):** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదుర్ర తిమ్మాపూర్ ,యామాపూర్ ,ఫకీర్ కొండాపూర్, వేములకుర్తి,బర్దిపూర్, ములరాంపూర్,ఎర్దండి,కోమటికోండపుర్, వర్షకోండ గ్రామాలలో శనివారం ఇబ్రహీంపట్నం తాహసిల్దార్ ప్రసాద్ పోలింగ్ జరిగే కేంద్రలను పరిశీలించి అక్కడ కావలసిన వసతులను పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిక పంపించారు. తాహసిల్దార్ వెంట ఆర్ ఐ గంగాధర్, సిబ్బంది తదితరులు ఉన్నారు.